ప్రజాశక్తి
శుక్రవారం 9 జూన్ 2023
5
విజయనగరం

## ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టర్‌కు ఎపి జిఇఎ వినతి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ నాగలక్ష్మికి గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు వినతి అందజేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.రామచంద్రరావు, కంది వెంకటరమణ, జిల్లా కోశాధికారి లివై.శంకరరావు, ఉపాధ్యక్షులు పి వై అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్సులు వెంకటేశ్వరరావు, అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షులు బాల భాస్కరరావు, ఉపాధ్యక్షులు బి.చంద్రశేఖర్, ఎం.కవిత, కెపి నాయుడు, సంయుక్త కార్యదర్శులు కె.కృష్ణ, ఎం.కనకరత్నం, ఆర్.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతినిస్తున్న నాయకులు

# నాయకుల్లో పెరుగుతున్న ఎన్నికల వేడి

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

వైసిపి ప్రభుత్వ పాలన కాలపరిమితి మరో ఏడాది మాత్రమే సమయం ఉండడంతో అధికార ప్రతిపక్ష నాయకుల్లో ఎన్నికల వేడి మొదలైంది. ఉన్న స్థితిని కాపాడుకునేందుకు కొందరు ప్రయత్నిస్తుంటే, మరికొందరు ఎమ్మెల్యేలు అప్పుడే టిక్కెట్లు కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారు. దీంతో, జనాల్లోనూ రాజకీయ వేడి మొదలైంది. ఇటీవల విజయనగరం వచ్చిన టిడిపి అధినేత చంద్రబాబు ఈసారి ఎన్నికల్లో విజయనగరం ఎమ్మెల్యేగా అశోక్ గజపతిరాజును రంగంలో దింపనున్నట్టు సంకేతాలిచ్చిన విషయం విధితమే. దీంతో, కోలగట్లలో ఎన్నికల వేడి మొదలైంది. బిసి నినాదం మొదలుకుని, ఇంటింటికీ చేపట్టిన వార్డు, గ్రామ పర్యటనలు మరింత ముమ్మరం చేశారు. మరోవైపు ఈసారి తనకు అవకాశం లేదని తేలడంతో అశోక్ కుమార్తె అతిథి గజపతిరాజు హడావుడి తగ్గింది. అశోక్ క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లకపోయినా మీడియాతో చిట్‌చాట్లు, ప్రెస్‌మీట్లు పెరిగాయి. ఎస్.కోట నియోజవర్గంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోళ్ల లలితకుమారికి పోటీగా ఎన్‌ఆర్‌ఐ యువకుడు గొంప కృష్ణ ప్రచారం ఊపందుకుంది. ఇటీవల చంద్రబాబు ఎస్.కోట పర్యటనలో టిడిపిలోని ఓ గ్రూపు కృష్ణకు అనుకూలంగా ఫ్లెక్సీలు, ప్లకార్డులతో భారీ ప్రచారం చేపట్టారు. కోళ్ల లలిత కుమారి మాత్రం తన సీటుకేం ఢోకా లేదన్నట్టుగా ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే నియోజకవర్గంలో వైసిపికి చెందిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకు వైరం ఉన్న విషయం విధితమే. ఇది చిలికి చిలికి గాలివానగా మారి చివరకు సిఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి వెళ్లడం, ఆయన తీవ్రంగా స్పందించడం విధితమే. వచ్చే ఎన్నికల్లో తనకు లేదా తన భార్య ఎస్.కోట వైస్ ఎంపిపి ఇందుమతికి అవకాశం ఇవ్వాలని పార్టీని కోరు తున్నట్టుగా చర్చనడుస్తోంది. జిల్లా పరిషత్ చైర్మన్, పార్టీ జిల్లా సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఎస్.కోట తనకు కేటాయించా లంటూ ఇటీవల రీజనల్ పార్టీ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి వద్ద అభ్యర్థించినట్టు సమాచారం. మరోవైపు ఇటీవల ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభానికి వచ్చిన సిఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన నియోజకవర్గ నాయకులతో 'ఈసారీ సీనన్నే' అంటూ స్పందించారని అప్పట్లో చర్చ జరిగింది. చీపురుపల్లి, గజపతినగరం నియోజక వర్గాల్లో వైసిపి టిక్కెట్లు అడిగేందుకు కొత్తవారు సాహశించక పోవడంతో తిరిగి మంత్రి బొత్స సత్యనారాయణ, ఆయన సోదరుడు అప్పలనర్సయ్య లకు ప్రతికూల పరిస్థితులు కనిపించడం లేదు. చీపురుపల్లి నుంచి టిడిపి తరపున కిమిడి నాగార్జునకు

### ఎస్.కోటలో భలే మంచి గిరాకి

మరోసారి పోటీచేసే అవకాశాలు ఉండడంతో ఇటీవల ఆయన స్వరం పెరిగింది. ఇటు గజపతినగరంలో మాజీ ఎమ్మెల్యే కెఎ నాయుడు టిక్కెట్ ఆశిస్తున్నప్పటికీ, అదే పార్టీకి చెందిన కరణం శివరామకృష్ణ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆశీస్సులతో టిక్కెట్ కోసం కలలు కంటున్నారు. ఈనేపథ్యంలో వీరిద్దరికీ కాకుండా అప్పలనర్సయ్యకు ధీటుగా ఎన్నారైని దింపే ఆలోచనలో పార్టీ ఉందని కొందరు, ఎన్నికల పొత్తు కుదిరితే జనసేనకు కేటాయించవచ్చని మరికొందరు చెబుతున్నారు. బొబ్బిలిలో ఈసారి స్థానిక ఎమ్మెల్యే శంబంగి చినఅప్పలనాయుడికి బ్రేకు పడే అవకాశాలు ఉన్నాయనే చర్చనడుస్తోంది. టిడిపి తరపున మాజీ ఎమ్మెల్యే సుజయ్ కృష్ణ రంగారావును పక్కనబెట్టి, ఇప్పటికే నియోజకవర్గ బాధ్యతలు మోస్తున్న బేబీ నాయనకు అవకాశం ఉంటుందని పార్టీలో చర్చ నడుస్తోంది. నెల్లిమర్లలో టిడిపి తరపున టిక్కెట్ ఆశిస్తున్న కంది చంద్రశేఖర్‌ను ఈసారి ఎంపీ స్థానానికి రంగంలోకి దింపే ఆలోచనలో పార్టీ ఉన్నట్టు సమాచారం. మాజీ ఎమ్మెల్యే పతివాడ నారాయణ స్వామినాయుడ్ని ఒప్పించి కర్రోతు బంగార్రాజును రంగంలోకి దింపే అవకాశం ఉంది. ఇటు వైసిపి నుంచి తిరిగి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుకే సీటు దక్కుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

# వైద్య కళాశాల భవనాలు పూర్తి

జులై 15 నాటికి

పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్ ● తరగతుల నిర్వహణకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

ప్రజాశక్తి-విజయనగరం

జులై 15 నాటికి వైద్య కళాశాల ప్రధాన భవనం, వసతి గృహాలను అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. గురువారం వైద్య కళాశాలను సందర్శించిన ఆమె పనుల పురోగతిని పరిశీలించారు. ఇప్పటి వరకు అయిన పనులు, ఇంకా జరగాల్సిన పనుల గురించి ఆరా తీశారు. సకాలంలో పనులు పూర్తి కావడానికి ఎంత మంది కార్మికులు అవసరమవుతారో సంబంధిత అధికారులను, గుత్తేదార్లను అడిగి తెలుసు కున్నారు. నిర్ణీత కాలంలో పనులు పూర్తి కావాలంటే అదనపు సిబ్బంది అవసరమని గుర్తించిన ఆమె సంబంధిత స్కిల్డ్, అన్ స్కిల్డ్ కార్మికులను సోమవారం నాటికి తీసుకురావాలని గుత్తేదారుకి సూచించారు. మెయిన్ గేటు, ప్రహారీ, స్టేట్యూ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. జూలై నాటికి తరగతులు ప్రారంభమవుతాయని,విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు, ఇతర కార్యకలాపాల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

కళాశాల ప్రాంగణంలోని అప్రోచ్ రోడ్లు, డ్రెయినేజీ కాలువల పనులు, తాగునీటి వసతికి సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయాలని చెప్పారు. విద్యుత్ సంబంధిత ఏర్పాట్లను త్వరితగతిన చేయాలని, ఇంటర్ నెట్ కేబుల్, వాటర్ బాడీ పనులను వీలైనంత త్వరగా ముగించాలని సూచించారు. కళాశాల సందర్శనలో భాగంగా ఆమె పనులు జరుగు తున్న తీరును స్వయంగా పరిశీలించారు. లైబ్రరీ, డైనింగ్ హాలు, లెక్చరర్స్ హాళ్లు, తరగతి గదులు, అనాటమీ హాలు, కంప్యూటర్ ల్యాబ్, మీడియా రూంలను సందర్శించారు. అనంతరం ఆమె విద్యార్థుల వసతి గహాలను సందర్శించి పెండింగ్ పనులను త్వరితగిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ఎపిఎంఎస్‌ఐడిసి ఎస్ఇ అంకమ్మ చౌదరి వైద్య కళాశాల మ్యాప్‌ను చూపిస్తూ సంబంధిత పనుల తాలూక పురోగతిని వివరించారు. పనులకు సంబంధించిన పురోగతి నివేదికలను, కార్మికుల తాజా సంఖ్యను తెలుపుతూ నివేదికలను ఏరోజుకారోజు తప్పకుండా తనకు నివేదించాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యటనలో ఇఇ బిఎన్ ప్రసాద్, డిఇ కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, ఇతర అధికారులు ఉన్నారు.

మెడికల్ కళాశాల నిర్మాణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

అటవీశాఖ కార్యాలయం

# అటవీశాఖలో అడ్డగోలుగా బదిలీలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రాతిపదికన జరిగిన అటవీశాఖ పరిధిలోని ఉద్యోగుల బదిలీలు అడ్డగోలుగా జరిగినట్లు తెలుస్తోంది. రెండేళ్ల సర్వీసు పూర్తికాని ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా జిల్లా అటవీశాఖ అధికారి బదిలీ చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ బదిలీల వెనుక భారీగా పైరవీలు జరిగాయని ప్రచారం జరుగుతోంది. పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం గత ఏడాది ఆటవీశాఖ డివిజన్ల పునర్విభజన చేపట్టింది. ఈ నేపథ్యంలో జిల్లా కార్యాలయం పరిధిలోని ఉద్యోగుల బదిలీల్లో రెండేళ్ళు పూర్తి కాని వారిని, తప్పని సరిగా బదిలీ చేయాల్సిన ఐదేళ్ల పూర్తయిన వారిని బదిలీ చేయకుండా ఇష్టా రాజ్యంగా బదిలీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. రెండేళ్ళ పూర్తయిన వారిని బదిలీ చేయాలన్న నిబంధనను తుంగలో తొక్కి నచ్చిన వారిని వారికి నచ్చిన దగ్గర స్థానం కల్పించినట్లు తెలిసింది. వాస్తవానికి జిల్లా కార్యాలయంలో రెండేళ్లలో ఒకరు, మరో ఏడాదిలో ఒకరు బదిలీ కానున్నారు, వారు ఐదేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నారు. కానీ వారిని ఎందుకు బదిలీ చేయలేదని అడిగితే అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్ లో చేయలేదని సమాధానం చెబుతున్నట్లు సమాచారం. వాస్తవానికి వాళ్ళు యూనియన్ నాయకులుగా ఉంటూ వారి పలుకుబడి ద్వారా జిల్లా అధికారులను మేనేజ్ చేసుకొని బదిలీ కాకుండా ఉన్నట్లు ఉద్యోగుల్లో చర్చ సాగుతోంది. మరోవైపు టి.రామబ్రహ్మం, ఎం.గాయత్రి, అవతారం అనే ఉద్యోగులకు రెండేళ్ల సర్వీస్ పూర్తి కాకుండానే, మరో 8 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను బదిలీ చేసినట్లు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇలా జిల్లాలో అటవీ శాఖలో బదిలీల్లో నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేసినట్లు ఉద్యోగులు చెబుతున్నారు.

# అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-విజయనగరం

జిల్లాలో ఖాళీగా ఉన్న 6 అంగన్ వాడీ కార్యకర్తలు, 8 హెల్పర్ లు, 4 మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు పోస్టుల భర్తీ కోసం ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ పీడీ శాంతకుమారి తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన ఈ పోస్టుల భర్తీ వుంటుందని తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసే అభ్యర్థులు ఆ గ్రామ వివాహిత అయి ఉండాలని, 1 జూలై 2022 నాటికి 21-35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణలై వుండాలని స్పష్టం చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం సంబంధిత కేటగిరీకి చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వికలాంగులు దరఖాస్తు చేసుకుంటే అతితక్కువ స్థాయి వైకల్యం కలిగి అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ అమలు జరపాల్సిన వారిని మాత్రమే పరిశీలిస్తామని తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాలతో దరఖాస్తు చేయాలన్నారు. దరఖాస్తుతో పాటు వారి కులం, విద్యార్హత, వయస్సు, నివాస తదితర ధ్రువ పత్రాల నకళ్లను గెజిటెడ్ అధికారి అటేస్టేషన్ చేయించి జతపరచాలన్నారు. పూర్తి వివరాలు సంబంధిత ఐసిడిఎస్ పిఒ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఆసక్తిగల అభ్యర్థులు జూన్ 22వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా తమ దరఖాస్తులను సంబంధిత ఐసిడిఎస్ పిఒ కార్యాలయంలో నేరుగా లేదా పోస్టు ద్వారా అందజేయాలని తెలిపారు.

### అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టుల వివరాలు

పూసపాటిరేగ మండలం గొల్లపేట, పేరాపురం, వంగర మండలం అరసాడ-3, గుర్ల మండలం గొర్లెపేట, విజయనగరం రూరల్ మండలం మరిచర్ల-2 (సుంకరిపేట), నెల్లిమర్ల మండలం కొండవెలగాడ -1, జామి మండలం చింతాడ-2 లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు.

ఎస్.కోట మండలం కురిడి, డెంకాడ మండలం గురివిపేట, నెల్లిమర్ల మండలం వల్లాపురం, వంగర మండలం మడ్డువలస ల్లో మినీ అంగన్ వాడీ పోస్టులు ఖాళీలు వున్నట్టు పేర్కొన్నారు

నెల్లిమర్ల మండలం జగ్గరాజు పేట, కొండ వెలగాడ-4, గరివిడి మండలం కుమరాం-1, మెరక ముడిదాం మండలం బొడందర వలస, చీపురుపల్లి మండలం మోదుగులపేట, విజయనగరం మండలం గుంకలాం-2, విటి అగ్రహారం -3, డెంకాడ మండలం ఒమ్మిదొడ్డి అంగన్ వాడీ కేంద్రాల్లో హెల్పర్ పోస్టులు ఖాళీలు వున్నట్టు పేర్కొన్నారు.

డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన లయాయాదవ్‌ను అభినందిస్తున్న శ్రావణి, కార్పొరేటర్లు

# డిప్యూటీ మేయర్‌గా లయాయాదవ్ ఎన్నిక

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

నగర డిప్యూటీ మేయర్ 1 గా ముచ్చు లయాయాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ నిర్వహణలో ఎన్నిక జరిగింది. డిప్యూటీ మేయర్ 1 గా వ్యవహరించిన ఇసరపు రేవతి దేవి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. ఈనేపథ్యంలో నిర్వహించిన ఎన్నికలో 1వ డివిజన్ కార్పొరేటర్ ముచ్చు లయాయాదవ్ పేరును 13వ డివిజన్ కార్పొరేటర్ ఇసరపు రేవతి దేవి ప్రతిపాదించారు. 40 వ డివిజన్ కార్పొరేటర్ బోనెల ధనలక్ష్మి బలపరిచారు. సభ్యులందరూ ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ముచ్చు లయా యాదవ్ డిప్యూటీ మేయర్ 1గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. ధ్రువీకరణ పత్రాన్ని అందించి ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ అనివార్యమైన డిప్యూటీ మేయర్ 1 ఎన్నికకు సంబంధించి వైసిపి నుండి ఒకే అభ్యర్థిని ప్రతిపాదించారని, ఇతరులు ఎవరూ పోటీలో లేకపోవడంతో ఆమె ఎన్నిక లాంఛనప్రాయం అయిందనితెలిపారు.

డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ అందరి సమిష్టి కషితో నగరాన్ని మరింత అభివద్ధి పథంలో నడిపిస్తామని ఆమె అన్నారు. డిప్యూటీ మేయర్ 1 గా ఎన్నికైన ముచ్చు లయా యాదవ్ మాట్లాడుతూ తన ఉన్నత విద్యా అవకాశానికి, డిప్యూటీ మేయరు పదవికి సహకరించిన డిప్యూటీస్పీకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నగర అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఎన్నికలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, పలువురు కార్పొరేటర్లు ఆమెకు అభినందనలు తెలిపారు.

# రసవత్తరంగా ఉమెన్స్ టి-20 లీగ్ పోటీలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

స్థానిక పివిజి రాజు చింతలవలస క్రికెట్ అకాడమీలో జరుగుతున్న ఉమెన్స్ టి-20 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు రసవత్తరంగా సాగుతున్నాయి. ఉదయం రాయలసీమ క్వీన్స్, బెజవాడ బ్లేజర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో రాయలసీమ క్వీన్స్ జట్టు 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బెజవాడ బ్లేజర్స్ జట్టు 20 ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి 97 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన రాయలసీమ క్వీన్స్ జట్టు 17.2 బాల్స్‌లో వికెట్ నష్టానికి 98 పరుగులు చేసి విజయం సాధించింది. మధ్యాహ్నం విజయనగరం రాయల్స్,వైజాగ్ డాల్ఫిన్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 140 పరుగులు చేయగా, విజయనగరం రాయల్స్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 98 పరుగులు చేసింది. వైజాగ్ డాల్ఫిన్స్ జట్టు 4 పాయింట్లు సాధించింది.

మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఇంజినీర్ ఇన్ చీఫ్ ఆనందరావు

# నీటి పథకాలను పరిశీలించిన ఇంజినీర్ ఇన్ చీఫ్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజియనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలో గల పురపాలక సంఘాల్లో ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టిమెంట్ బ్యాంక్ నిధులతో చేపడుతున్న సమగ్ర మంచినీటి సరఫరా పథకాల పనులను ప్రజారోగ్యశాఖ ప్రధాన ఇంజినీర్ పి.ఆనందరావు పరిశీలించారు. నెల్లిమర్ల పురపాలక సంఘంలో మంచినీటి సరఫరా నిమిత్తం నిర్మిస్తున్న ఊటబావులు, గ్యాలరీ పనులను సంబంధిత అధికారులతో పరిశీలించారు. అనంతరం ప్రజారోగ్య సాంకేతిక ఇంజనీరింగ్ అధికారులతో తాగునీటి సరఫరా, అర్బన్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధులతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్షించారు. టెండర్లు త్వరితగతిన పిలిచి పనులు పూర్తి చేయాలని అన్నారు.

## వెంకటేశ్వరుడిని దర్శించుకున్న కోలగట్ల

**విజయనగరం టౌన్ :** ప్రజలందరికీ శుభాలు కలగాలని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అభిలషించారు.గురువారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల.. కుటుంబ సమేతంగా వెంకటేశ్వస్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, పైడితల్లి అమ్మవారి దేవస్థానం పాలక మండలి సభ్యులు ఎంకెబి, ఎస్‌విఎన్ గ్రూప్స్ చైర్మన్ జి.శ్రీనివాసరావు, డాక్టర్ వెంకటేశ్వర రావు, ప్రముఖ వ్యాపారవేత్త ఊటి తదితరులు ఉన్నారు.

# మెరిట్ విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం

ప్రజాశక్తి-విజయనగరం

స్థానిక సీతం ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న కె.సునయన నాయుడు, ఎం.త్రివేణి ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సీతం కళాశాల యాజమాన్యం వారి తల్లిదండ్రులను కళాశాలలో సన్మానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాల్సిన జెఎన్‌టియు గురజాడ విజయనగరం ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ కె.వెంకటసుబ్బయ్య అనివార్య కారణం వలన హాజరు కాలేకపోవడంతో విద్యార్థులకు ఆడియో సందేశాన్ని పంపించారు. ఒక్కో విద్యార్థి ఒక్కో సబ్జెక్టులో నైపుణ్యంగా ఉంటారని, అందువల్ల విద్యార్థులు చదువుకునేటప్పుడు ఒకరితో ఒకరు వివిధ అంశాలను పంచుకోవాలని, దాని వలన విద్యార్థులందరూ రాణిస్తారని తెలిపారు.

అతిథిగా హాజరైన జెఎన్‌టియు గురజాడ విజయనగరం రిజిస్ట్రార్ డాక్టర్ జి. స్వామి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు కాలాన్ని వధా చేయకుండా సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ భారతదేశంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని అన్నారు. అవకాశాలను సద్వినియోగం పరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లిదండ్రులను, ముఖ్య అతిధులను సీతం యాజమాన్యం సన్మానించింది. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి తండ్రిని సన్మానిస్తున్న ఝాన్సీలక్ష్మి తదితరులు

సమావేశంలో మాట్లాడుతున్న బాలల హక్కుల చైర్మన్ కేసలి అప్పారావు

# బాల్య వివాహాలు చేస్తే చర్యలు : కేసలి

ప్రజాశక్తి-విజయనగరం

బాల్య వివాహాలు చేసిన వారిపైన, ప్రోత్సహిస్తున్న వారిపైనా చట్టపరమైన చర్యలతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు హెచ్చరించారు. గురువారం విజయనగరం మండల పరిషత్ కార్యాలయంలో బాల్యవివాహాలు నిషేధం చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కేసలి అప్పారావు మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది, విఆర్‌ఒలు, మహిళా పోలీసులు, ఐసిడిఎస్ ఉద్యోగులు బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బాల్య వివాహాలు నివారణకు స్థానిక ప్రజా ప్రతినిధులు సహాయ సహకారం తీసుకోవాలని ఆయన కోరారు. బడి బయట ఉన్న పిల్లలందరూ చదువుకునే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలలంతా చదువుకొని బంగారు భవిష్యత్తు వారి సొంతం చేసుకోవాలని ఉన్నత విద్యావంతులుగా మారాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జి.హిమబిందు, ఎంపిపి మామిడి అప్పలనాయుడు ఎంపిడిఒ జి.వెంకట్రావు. ఐసిడిఎస్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు

## 27 నుంచి ఎఐవైఎఫ్ శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

అఖిలభారత యువజన ఫెడరేషన్ శిక్షణా తరగతులు ఈనెల 27 నుండి 30 వరకు గుంటూరులో జరుగుతాయని, వీటిని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు కోరారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పార్వతీపురం మన్యం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.

ప్రజాశక్తి
www.prajasakti.com



## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

సమస్యలను కమిషనర్‌కు వివరిస్తున్న రామారావు

**ప్రజాశక్తి- నెల్లిమర్ల**

నగర పంచాయతి పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు నెల నెలా సక్రమంగా చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన నగర పంచాయతి కార్యాలయంలో కమిషనర్‌తో మాట్లాడుతూ రెండు నెలలకు ఒకసారి పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించడం భావ్యం కాదన్నారు. వారికి నెల నెల వేతనాలు ఇవ్వక పోవడం వల్ల వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. వారు అందిస్తున్న సేవలు గుర్తించి ప్రతీ నెల జీతాలు చెల్లించి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. పని ముట్లు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని దాని వల్ల పనులు చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.

మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్‌కు వినతినిస్తున్న జనసేన నాయకులు

## రోడ్లుపై దూళిని నివారించండి

**ప్రజాశక్తి – బొబ్బిలి**

బొబ్బిలి టు బలిజిపేట రోడ్డు, బైపాస్ రోడ్డులో దుమ్ము, దూళిని నివారించ చాలని జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరి కోరారు. దుమ్ము, దూళి నివారించ చాలని కోరుతూ గురువారం మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజిపేట రోడ్డులో విస్తరణ పనులు జరుగుతుండటంతో దుమ్ము, దూళి ఎగిరి వాహనదారులు, ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దుమ్ము, దూళి ఎగరకుండా వాటరింగ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు ఎస్.గంగారావ్, బి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన ఎంపిడిఒ

**ప్రజాశక్తి – బొబ్బిలి**

స్థానిక మండల నూతన ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన పి.రవికుమార్ గురువారం బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసి స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ మండలాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## 6,7,8,9 తరగతుల ప్రవేశాలకు పరీక్షలు

**ప్రజాశక్తి – లక్కవరపుకోట**

జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల గురుకుల విద్యాలయాల్లో (బాలుర, బాలికల) 6,7,8,9 తరగతులలో ప్రవేశాలకు ఈనెల 14న రాతపరీక్షలు నిర్వహించనున్నట్లు మండలంలోని జమ్మాదేవిపేట పంచాయతీ శివారులో ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ విజయకుమారస్వామి గురువారం తెలిపారు. నెల్లిమర్లలో గల మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల జూనియర్ కళాశాలలో ఆరోజు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న పరీక్షలకు తమ ఆధార్ కార్డు, స్టడీ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తెచ్చుకోవాలన్నారు. తెలుగు, ఆంగ్లం, గణిత సబ్జెక్టులలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా ఖాళీ సీట్లను భర్తీ చేస్తామని చెప్పారు.

## విద్యార్థులకు బస్సు పాసులు జారీ

**ప్రజాశక్తి – శృంగవరపుకోట**

విద్యార్థులకు శుక్రవారం నుంచి కొత్త బస్సు పాసులు జారీ చేస్తున్నట్టు డిపో మేనేజర్ కె. రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తగిన ధృవ పత్రాలతో బస్సు స్టేషన్‌లోని పాస్ కౌంటర్ వద్దకు అన్ని పనిదినాల్లోనూ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల లోపు సంప్రదించాలన్నారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పిల్లలతో కలిసి నృత్యం చేస్తున్న మనోజ్ మాస్టర్

## మెలకువలతో డాన్సులో రాణించవచ్చు

**ప్రజాశక్తి – శృంగవరపుకోట**

చిన్న చిన్న మెలకువలతో డాన్స్‌లో రాణించవచ్చని డి13 విన్నర్ మనోజ్ మాస్టర్ అన్నారు. పట్టణంలోని శ్రీ మల్లి డాన్స్ ఆధ్వర్యంలో నృత్య శిక్షకుడు వరుణ్ పర్యవేక్షణలో గురువారం నిర్వహించిన డాన్స్ వర్క్ షాప్‌లో మనోజ్ మాస్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు నృత్య మెళకువలను అభ్యసనా పూర్వకంగా నేర్పించారు. అనంతరం శిక్షణలో పాల్గొన్నవారికి ధ్రువపత్రాలను అందజేశారు.

## హెచ్ఎంగా వెంకటరావు

**ప్రజాశక్తి – శృంగవరపుకోట**

మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులుగా సబ్బవరపు వెంకట్రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ప్రధానోపాధ్యాయుల బదిలీలలో భాగంగా కల్లేపల్లి రేగ ఉన్నత పాఠశాల నుండి ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆయన బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన బి లక్ష్మి విజయనగరం మండలం కొండకరకాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో హెచ్ఎంగా వచ్చిన సబ్బవరపు వెంకటరావును పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తగరంపూడి రమణ, పాఠశాల ఉపాధ్యాయులు చిప్పాడ శ్రీనివాసరావు, పి. శ్రీరాములు, యల్ వి సత్యనారాయణ, వి.వి. హరి, హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ అధ్యాపకులు రహీం షేక్ లాల్, యస్ వి యస్ యస్ మూర్తి (సతీష్ మాస్టర్), తమ్మినాన రాజేష్ , పొట్నూరు శివాజీలు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## 12న మెగా నేత్ర వైద్య శిబిరం

**ప్రజాశక్తి – వీరఘట్టం**

మండల కేంద్రమైన వీరఘట్టంలోని సాయి నగర్ కాలనీలో గల సత్యసాయి మందిరంలో ఈనెల 12న పాలకొండ మండలం బద్దమానిగాని ప్రగతి సేవా సొసైటీ సౌజన్యంతో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించ నున్నట్లు ఆయా కమిటీ అధ్యక్షులు వి.విశ్వనాథ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ శిబిరం నిర్వహించనున్నామని, దీర్ఘకాలిక కంటి రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అధ్యాపకుల ప్రచారం

**ప్రజాశక్తి – సీతానగరం**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.రేణుక ఆధ్వర్యంలో అధ్యాపకులు నాలుగు బృందాలుగా ఏర్పడి పినపోగిలి, తామరకండి, బగ్గందొరవలస, బల్లకృష్ణాపురంలో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు ఇళ్లకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలలో ఉన్న సౌకర్యాలను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు. అలాగే ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు టి.రవికుమార్, రామకృష్ణ, రామారావు, నవీన్, వినోద్, అచ్చం నాయుడు, రమేష్ ,మోహన్ రావు, వసంత్ కుమార్, అరుణ్ కుమారి అమ్మాజీ, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ వ్యవస్థతో మార్పులు

**ప్రజాశక్తి- బొండపల్లి**

సచివాలయ వ్యవస్థతో గ్రామాల్లో పెను మార్పులు చోటుచేసుకున్నాయని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. గురువారం మండలంలోని దేవుపల్లి గ్రామంలో జెడ్‌పిటిసి రాపాక సూర్యప్రకాశ్ రావు, ఎంపిటిసి రాపాక వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సుమారు రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంపిపి చల్ల చలం నాయుడు అధ్యక్షతన ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య మాట్లాడుతూ ప్రజలకు నేరుగా, పారదర్శకంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించేందుకు సచివాలయ వ్యవస్థ వేదికగా పని చేస్తుందన్నారు. గతంలో ప్రజలు మండల కార్యాలయాలు చుట్టూ తిరిగేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని చెప్పారు. ప్రజలు మరోసారి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఎంపిపి చల్ల చలం నాయుడు మాట్లాడుతూ గ్రామాలలో సచివాలయాలు అందుబాటులో ఉండడం వల్ల ప్రజలు నేరుగా తమ అర్జీలు ఇచ్చుకునేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. జెడ్‌పిటిసి రాపాక సూర్యప్రకాశ్ రావు మాట్లాడుతూ ఎటువంటి అక్రమాలు లేకుండా నిరుద్యోగి యువతకు సచివాలయ వ్యవస్థలో భాగంగా లక్షలాది ఉద్యోగాలు కల్పించిన ఘనత సిఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, తహశీల్దార్ ప్రసాద్ రావు, ఎంపిడిఒ వైబి రాజేంద్ర ప్రసాద్, ఎపిఎం సులోచానదేవి, ఎపిఒ కృష్ణ వేణి, హౌసింగ్ ఎఇ రామరాజు, మండల వైసిపి కన్వీనర్ ఈదిబిల్లి కృష్ణ, పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య

బాధితునికి పర్స్‌ను అందిస్తున్న ఆర్ఎం, ఉద్యోగి

## ఆర్‌టిసి సిబ్బంది నిజాయితీ

**ప్రజాశక్తి- శృంగవరపుకోట**

ఎస్‌కోట ఆర్‌టిసి డిపో సిబ్బంది మరో మారు తమ నిజాయితీని చాటుకున్నారు. గురువారం ఉదయం విజయనగరం నుండి కొట్యాడ మీదుగా ఎస్.కోట వెళ్లే బస్సులో విజయనగరం నుంచి బొద్దాంలో దిగవలసిన తుర్వాటి రమేష్ అనే పాసింజర్ తన పర్సును బస్సులో పోగొట్టుకున్నారు. అందులో విలువైన ఎటిఎం కార్డులు, రూ.2వేల నగదు ఉన్నాయి. ఎస్.కోటలో బస్సు ఆగిన తరువాత సిబ్బంది తనిఖీ చేయగా ఆ పర్సు దొరికింది. సిబ్బంది ఏ ప్రలోభానికి లోనుకాకుండా డిపో మేనేజర్ కె. రమేష్‌కి అందించారు. డిపో మేనేజర్ పర్స్‌ను పోగొట్టుకున్న వ్యక్తికి అందించారు. ఆర్‌టిసి సిబ్బంది నిజాయితీని పాసింజర్ తూర్పాటి రమేష్ కొనియాడారు.

# రెండో వైస్ ఎంపిపిగా శ్రీనురాజు ఏకగ్రీవం

**ప్రజాశక్తి – లక్కవరపుకోట**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన రెండో వైస్ ఎంపిపి ఎన్నిక ఏకగ్రీవమైంది. భీమాలి సెగ్మెంట్ నుండి ఎంపిటిసిగా గెలుపొందిన ముదునూరి వెంకటదుర్గ వరప్రసాదవర్మ (శ్రీనురాజు) రెండో వైస్ ఎంపిపిగా ఎంపిటిసిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రొసీడింగ్ అధికారిగా డ్వామా ఎపిడి యస్ శారదాదేవి పర్యవేక్షించిన ఎన్నికకు రెండో వైస్ ఎంపిపి పదవికి శ్రీనురాజు మినహా ఏ ఒక్క ఎంపిటిసి నామినేషన్లు వెయ్యకపోవడంతో మిగిలిన సభ్యులు ఏకగ్రీవాన్ని అంగీకరించారు. భీమాలి సెగ్మెంట్ నుండి ఎంపిటిసి పదవి ఏకగ్రీవంగా గెలవడమే కాకుండా.. రెండో వైస్ ఎంపిపి పదవికి కూడా ఏకగ్రీవంగా గెలుపొంది బాధ్యతలు చేపట్టిన శ్రీనురాజును ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. అనంతరం ఆయనకు దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి గేదెల శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేసిన వారికి ఇలాంటి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. రెండో వైస్ ఎంపిపి శ్రీనురాజు మాట్లాడుతూ తను ఊహించకుండా లభించిన రెండో వైస్ ఎంపిపి పదవీ వరించడంతో పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. శక్తివంచన లేకుండా నిరంతరం ప్రజలతో మమేకమై పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, వైసిపి సీనియర్ నాయకులు తూర్పాటి వెంకట రామకృష్ణ, ఎంపిడిఒ జ్ఞానేశ్వరరావు, జెడ్‌పిటిసి టి వరలక్ష్మి, చందులూరు ఎంపిటిసి యడ్ల కిషోర్ కుమార్, వైస్ ఎంపిపి ఆవాల శ్యామల, తదితరులు పాల్గొన్నారు.


వైస్ ఎంపిపి శ్రీనురాజును సత్కరిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

# అభివృద్ధి పనులు వేగవంతం

**ప్రజాశక్తి – నెల్లిమర్ల**

ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం నాటికి నాడు నేడు పనులు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి ఎస్.వి రమణ మూర్తి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయా పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం సతివాడ ఆదర్శ పాఠశాలను సందర్శించి ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూని ఫామ్స్ పరిశీలించి పాఠశాల ప్రారంభం నాటికి వాటిని పంపిణీ చేయాలని సూచించారు. హౌసింగ్ డే సందర్భంగా రామతీర్థం జగనన్న లే అవుట్ సందర్శించి ఈ నెలాఖరుకి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి. గిరిబాల, హౌసింగ్ ఏఈ రేవళ్ళ పవన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాకానుక కిట్లను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి రమణమూర్తి

## నాడు-నేడు పనుల పరిశీలన

**ప్రజాశక్తి – వేపాడ**

మండలంలోని వావిలిపాడు ఎంపిపి, జిల్లా పరిషత్తు పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనులను ఎంపిడిఒ పట్నాయక్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిని పనులు పూర్తి చేసి భవనాలను అందుబాటులోకి తేవాలని సంబంధిత సిబ్బందికి తెలియజేశారు. ఈ పరిశీలనలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## చిన్నారులకు చిత్రలేఖన పోటీలు

**పాలకొండ:** స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థులు డ్రాయింగ్ పోటీలో పాల్గొన్నారు. చిత్ర లేఖనం పోటీ గ్రంథాలయం నమూనా యోగ మాస్టర్ కె.జనార్ధన్ రావు పర్యవేక్షణలో జరిగింది. శుక్రవారం ఉదయం వ్యాస రచన పోటీ ఉంటుందని, మనం మన గ్రంథాలయంపై వ్యాస రచన పోటీ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు, సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

## పాఠశాలలకు చేరిన పుస్తకాలు

**ప్రజాశక్తి – వేపాడ**

మండలంలోని నాలుగు స్కూలు కాంప్లెక్స్‌లకు సంబంధించిన పుస్తకాలు, యూనిఫారం, షూష్, నోట్ పుస్తకాలను గురువారం ఆయా పాఠశాలలకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా వేపాడ, ఎన్‌కెఆర్‌పురం కాంప్లెక్స్ పరిధిలో గల పాఠశాలలకు మెటీరియల్ వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వల్లి, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

వేపాడ పాఠశాలకు చేరుకున్న మెటీరియల్

పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి సత్యవంతుడు

## కుళాయి పనులు ప్రారంభం

**ప్రజాశక్తి – వేపాడ**

మండలంలోని ఎంకెఆర్‌పురంలో రూ. 25లక్షల మండల పరిషత్తు నిధులతో చేపట్టనున్న ఇంటింటి కుళాయి పనులను ఎంపిపి దొగ్గ సత్యవంతుడు గురువారం ప్రారంభించారు. పనులను త్వరగా పూర్తి చేసి ఇంటింటికి తాగునీటిని అందించాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొటివాడ దేవి, నాయకులు బొడ్డు శీను, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కోఆర్డినేటర్‌గా బంగారమ్మ

**గరివిడి :** వైఎస్ఆర్ క్రాంతి పథం ఏరియా కో ఆర్డినేటర్‌గా బైరెడ్డి బంగారమ్మ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా కేంద్రంలో బ్యాంకు లింకేజీ డిపిఎంగా పని చేసిన బంగారమ్మ గరివిడి క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా జెడ్‌పి చైర్మన్‌ను తన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గరివిడి ఏరియా కోఆర్డినేటర్‌గా పనిచేసిన జి. సీతారామయ్య జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యారు.

## ఎఒగా సౌజన్య

**వీరఘట్టం:** మండల వ్యవసాయాధికారిగా జక్కువ సౌజన్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం పెద్దపేట విత్తన అభివృద్ధి కేంద్రంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన కె.మన్మధరావు బదిలీ అయ్యారు.

# అందరి సంతోషమే ధ్యేయం : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి- కొత్తవలస**

రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. దేశపాత్రునిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో గల సీరంశెట్టివానిపాలెం, తాటివానిపాలెంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఏమైనా సమస్యలు వుంటే తెలుసుకొని అక్కడికి అక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ, నేరుగా ప్రజలతో కలిసి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ మండల ఇంచార్జ్ బొంతుల వెంకటరావు, స్థానిక నాయకులు బొడ్డు అప్పారావు, ఏడువాక నారాయణ, పల్లా భీష్మ, ఎల్లపు రమణ, నక్కా కృష్ణ, మారిన ఈశ్వర రావు, ఒల్లి నూక రాజు, వార్డు సభ్యులు తాడి సంతోష్, సాల్మన్ రాజు, మండల సోషల్ మీడియా సభ్యులు కర్రి దేముడు బాబు, తదితరులు పాల్గొన్నారు.


బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

## సెంచూరియన్ సందర్శన

**ప్రజాశక్తి – నెల్లిమర్ల**

గాయత్రి విద్యా సంస్థల అధినేత ఎన్. అప్పలనాయుడు గురువారం సెంచూరియన్ విశ్వ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ ప్రయోగశాలలు, సౌకర్యాలను తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రయోగ శాలలు విద్యార్థులకు ఎంతగానో ఉపయుక్త మవుతాయన్నారు. అనంతరం వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు ఆయనకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి ఎస్. రవీంద్ర, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, డీన్ ప్రొఫెసర్ ఎం. లక్ష్మి నరసింహ ఆచార్యులు, డీన్ ప్రొఫెసర్ పుష్పలత, ఇంచార్జి డీన్ డాక్టర్ సన్నీ డియోల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు భగభగ... జనం విలవిల

**ప్రజాశక్తి- బొబ్బిలి**

ఎండలు భగభగ మండడంతో ప్రజలు విలవిల ఆడుతున్నారు. భానుడు విశ్వరూపం చూపడంతో బయటకు వచ్చేందుకు జనం బెంబేలెత్తిపోతున్నారు. బొబ్బిలి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం ఉదయం 7గంటల నుంచి ఎండ తీవ్రంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎండ భయంతో జనం బయటకు రాకపోవడంతో రోడ్లు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. రోడ్లపై జనం లేక రహదారులు కర్ఫ్యూను తలపిస్తున్నాయి. ఎండలు అధికంగా ఉండడంతో ఉపశమనం కోసం శీతలపానీయాలను ప్రజలు ఆశ్రయిస్తున్నారు. ఎండలు తీవ్రతకు శీతలపానీయాలకు మంచి గిరాకీ ఏర్పడుతుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండలు తీవ్రత అధికంగా ఉన్నాయి. అధిక ఉష్ణోగ్రతలకు వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అత్యవసర పనులు కోసం బయటకి వస్తున్నవారు గొడుగులు వేసుకుని, ముఖాలకు కాటన్ వస్త్రాలు కట్టుకుని బయటకు వస్తున్నారు.

నిర్మానుష్యంగా మారిన ప్రధాన రహదారి

# పక్షోత్సవాల పోస్టర్ విడుదల

**ప్రజాశక్తి – కొత్తవలస**

వియ్యంపేట పిహెచ్‌సిలో వైద్యాధికారులు డాక్టర్ గోపాలకృష్ణ, డాక్టర్ సింహాద్రినాయుడు సిబ్బందితో కలిసి గురువారం అతిసార నియంత్రణ పక్షోత్సవాల పోస్టర్ విడుదల చేశారు. విరోచనాలు నివారణలో ఓఆర్ఎస్, జింక్ మాత్రలు వాడటం పై అవగాహనా కల్పించారు. ఏఎన్ఎమ్, ఆశ వర్కర్స్ ఇంటింటికి వెళ్లి 5సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేసి వాటిని వాడే విధానం గురించి వివరించారు. విరోచనాలు అవుతున్న పిల్లలుకి ఓఆర్ఎస్‌తో పాటు జింక్ టాబ్లెట్స్ 14 రోజులు పాటు ఇస్తారని తెలిపారు. ఓఆర్ఎస్ కలిపే ముందు తల్లులు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుగుకోవాలని, భోజనానికి ముందు, మల విసర్జన తర్వాత, వంట వండే ముందు, కూరగాయలు కోసే ముందు, పిల్లలుకి పాలు పట్టే ముందు చేతులు శుభ్రంగా కడుగుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిహెచ్‌ఈఓ నరసింహారావు, తిరుపతి రావు, హెచ్‌వి. పద్మావతి, ఫార్మసిస్ట్ ఆశ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎల్.టి. సంతోష్, ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## జిపిఎస్ పేరిట ఉద్యోగులను మోసగిస్తున్న జగన్

**పార్వతీపురం రూరల్:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెస్తామంటున్న జిపిఎస్ విధానం ఉద్యోగులకు అన్యాయం చేయడమేనని మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దుపై ఎటువంటి హామీ ఇవ్వని రాష్ట్రాలు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని తెలిపారు. కానీ ఏపి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రం జిపిఎస్ వారిపై రుద్ది ఆయా వర్గాలను మోసగిస్తున్నారన్నారు. వారం రోజుల్లోగా సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి, ఇప్పుడు మాటను కొన్ని వంకర్లుగా తిప్పుతున్నారని ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలు ఈ మోసాన్ని గ్రహిస్తున్నారని, త్వరలోనే వారికి సరైన జవాబు చెబుతారని అన్నారు.

# ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**ప్రజాశక్తి – గుర్ల**

బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా అందరూ కృషి చేయాలని డిఎస్‌పి చక్రవర్తి అన్నారు. యువతీ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. గురువారం ఆనందపురంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎయిమ్ ఇంచార్జి అడ్డూరి సీతాబాబు మాట్లాడుతూ వ్యసనాలతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న ఈ నాటి యువతీ, యువకు అంబేద్కర్ భావజాలలను అలవరుచుకుని ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలన్నారు. అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కన్వీనర్ కెల్లా భీమారావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భీమారావు మాట్లాడుతూ ఆడవాళ్ళకి సమాన హక్కులు కేటాయించలేదని భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల సత్యవతి, ఎంపిటి చందక రామలక్ష్మీ, జనవిజ్ఞాన వేదిక సభ్యులు దాసరి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి – సీతానగరం**

మండలంలోని జానుమల్లువలసలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి గానూ జెజెఎంపి గ్రాంట్ కింద రూ.20 లక్షల అంచనా వ్యయంతో 20,000 లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు గురువారం శంకుస్థాపన చేశారు. ఇదే గ్రామంలో గతంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి అవసరమైన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు మంజూ చేశారు. ఈ మేరకు ఈ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తూ అనుకున్న సమయంలో పూర్తిచేసి గ్రామస్తులకు తాగునీటి సరఫరా చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ మామిడి బాబ్జీ, స్థానిక సర్పంచ్ యాళ్ల వెంకట నాయుడు, ఎంపీటీసీ సభ్యులు వాకాడ ఉషారాణి, వైసీపీ సీనియర్ నాయకులు పోల ఈశ్వరనారాయణ, ఆర్వీ, వై.శివున్నాయుడు, దామోదర్ నాయుడు, వై.పారినాయుడు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, ఆర్డబ్ల్యూఎస్ డిఇ, ఎఇలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నెలివాడ ఉప సర్పంచ్‌గా రాము

**ప్రజాశక్తి- బొండపల్లి**

మండలంలోని నెలివాడ గ్రామ ఉప సర్పంచ్‌గా పురమనేని రాము ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిహెచ్ సుగుణాకర్ రావు పర్యవేక్షణలో పంచాయతి వార్డు సభ్యులు 8 మంది పురమనేని రామును ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఉప సర్పంచ్‌గా ఎన్నికైన రామును సర్పంచ్ తాళ్ళపూడి కీర్తి, సీనియర్ నాయకులు తాళ్ళపూడి అప్పలనాయుడు, వార్డు సభ్యులు అభినందిచారు.

# ఆలయ నిర్మాణాన్ని తొలగిస్తాం

**గుమ్మలక్ష్మీపురం:** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో నిర్మించిన గుడి నూతన నిర్మాణం తొలగిస్తామని ఆర్టీసీ అధికారులు చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గుమ్మలక్ష్మీపురం గ్రామస్తులు, ఆర్టీసీ అధికారులు, రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో గుడి నిర్మాణంపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో గుడి కట్టరాదని, దాన్ని తొలగించే హక్కు ప్రభుత్వానికి ఉందన్నారు. గుడి తొలగించడం ద్వారా ప్రజల మనోభావాలను దెబ్బతీయడం తమ ఉద్దేశం కాదన్నారు. గతంలో లాగానే చెట్టు రచ్చబండ ఉంటాయని చెప్పారు. సర్పంచ్ గౌరీ శంకర్ మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధికి శ్రద్ధ చూపని అధికారులు గుడి తొలగించేందుకు ఎందుకంత అత్యుత్సాహం చూపిస్తున్నారని ప్రశ్నించారు. కాంప్లెక్స్‌లో తాగునీరు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా ప్రజలకు అందుబాటులో లేవన్నారు. ఈ విషయమై స్పందించిన ఆర్టీసీ అధికారులు రూ. 20 లక్షలతో సిమెంట్ రోడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి దశలవారీగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో సిఐ సత్యనారాయణ, ఎంపిడిఒ సాల్మన్‌రాజు, తహశీల్దార్ రాములమ్మ, వైస్ ఎంపిపి నిమ్మక శేఖర్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ జి.గిరిబాబు తదితరులు ఉన్నారు.

**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

**e-Proc.Short NIT No.456/06/E/TO/2023-24, Dt.07-06-2023**

CC Drains, Roads, Culverts etc., under GGMP & LED Street lighting, Pipe Line and Construction of Sump, New Solar Inverter under General funds.

| | |
|---|---|
| Approx. No.of works & Est.cost | 13 Works, Rs.51.57 Lakhs. |
| Download start date & time | 09-06-2023 from 3.30 P.M. |
| Download end date & time | 17-06-2023 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | 17-06-2023 upto 4.00 P.M. |
| Bid opening date & time | 17-06-2023 after 4.30 P.M. |

Contact Nos.9849906481, 9849908296.
Further details can be seen at www.apeprocurement.gov.in.
COMMISSIONER

**IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT : KOTHAVALASA**

**O.S.NO: 90/2020**

**BETWEEN :**
K.Anjaneyulu ...**Plaintiff**
**AND :**
B.Appala Naidu & others
...**Defendents**

**NOTICE**

**Defendents No.3**
**Bailapudi Sanyasi Naidu**
S/o. Late Thata, Thamarapalli (V)
L.Kota (M) Vizianagarama Dist.

పై నెంబరు దావాను Perminent Injuction నిమిత్తం దాఖలు చెయ్యగా యిందలి D3 అయిన మీకు ఎన్ని సార్లు దావా నోటీసులు పంపించిననూ మీకు చేరని కారణంగా యి పేపరు ప్రకటన ద్వారా హీ హాజరు నిమిత్తం తే. 20-06-23దీకి వాయిదా అయిఉన్నది. కావున **తే. 20-6-23దీన ఉ.10.30 ని॥లకు**పై కోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు లేనిచో సదరు కేసు మీ పరోక్షమందు తీర్మానించడమగును.

**(By Court Order)**

**T.SIVAJEE**
Advocate
Golzam (V),
L.Kota (M) VZM
Cell : 9441415791

Kothavalasa
Dt.08-06-23